SARASWATA NIKETANAM
NO—
VETAPALEM



ఇంటి గుమ్మాన్ని చూస్తే ఇల్లాల్ని చూడ నక్కర్లేదనడంలో ఎంత సబువుందో తెలియదు కాని, పేరునిబట్టి మనిషి ఆకారాన్ని చూసి గుణగణాల్ని అంచనా వెయ్యడంలాంటి ఒడ్డి పొరబాటు మరోహటుండబోదు

రామచంద్రం సరిగ్గా ఇటువంటి కోవకే చెందినవాడు

తండ్రిపోగానే, రాసిన విల్లుని మాయచేసి దొంగ విల్లుని సృష్టించాడు తమ్ముళ్ళూ, తల్లీ నెత్తీ నోరూ బాదుకున్నారు. "ఎందుకలా గొంతు చించుకోడం? ఇది మీ కెంత వింతగా వుందో, బాధగావుందో నాకూ అలానేవుంది. నా తమ్ముళ్ళ నెత్తిమీద శరగోపం పెట్టి, వాళ్ళకీ, నీకూ, కడుపుకోత కలిగించే దుర్మార్గుణ్ణికాను:" అంటూ విల్లుని చింపి పారేయించి, నలుగురి ఎదుటా పిత్రార్జితాన్ని సమానంగా వాటావేయించాడు. ఆ దెబ్బతో ఇంటా బయటా రామచంద్రం రామచంద్రమూర్తే అయిపోయాడు. అసలు తండ్రి రాసిన విల్లులో తనకి ఎగనామం పెట్టబడిన సంగతి ఎవరికీ తెలుసుకనక: రామచంద్రం తండ్రి అలాటి విల్లు రాయడం వెనక ఓ చిదంబర రహస్యం ఉంది. రామచంద్రం తండ్రి, సానివాడ సరసుల్లో ముఖ్యుడు. తండ్రి గుణాలు అబ్బిన రామచంద్రం సానివాడ గాలి సోకడంతో అటువైపు అడుగులు వేశాడు. చాలా కాలంవరకూ ఇద్దరూ ఒకే చోటి చిలకతో కులుకుతున్న సంగతి ఇద్దరికీ తెలియలేదు. ముసురుపట్టిన ఓరోజు ఆసుర సంధ్య వేళ ఒకే గుమ్మంలో ఒకరి కొకరు ఎదురు పడ్డంతో, ఆ ఇంటి గువ్వకి వీళ్ళిద్దర్నుంచీ రాబడీ, రామచంద్రానికి తండ్రి విల్లులో స్థానమూ పోయాయి:

పొలం పన్ల కొచ్చే మాలపడుచు మాణిక్యాన్ని మాయమాటలుచెప్పి మనసు దోచుకొన్నాడు రామచంద్రం వయసులో ఉన్న పిల్ల మనసొక్కటే యిచ్చి కూర్చోకుండా, మరో అడుగు ముందుకు వెయ్యడంతో కాలు జారడం, కడుపు నిండడం జరిగాయి మాణిక్యం తండ్రి వ్యవహారాన్ని రచ్చకీడ్వకుండా, నేరేడు




చెట్టు మాటున రామచంద్రాన్ని నిలదీసి బెదిరించాడు. రామచంద్రం మాణిక్యం మెళ్ళో తాళికట్టించే బాధ్యతీసుకొన్నాడు కాని, తాళి కట్టడానికి మట్టుకు ఒప్పుకోలేదు. అయిదొందలు పుచ్చుకొని,, పదిరూపాయల నాటు మందులో కూతుర్ని మంచి దారిలోపెట్టి, మిగిలిందాంతో తప్ప తాగేశాడు మాణిక్యం తండ్రి. శివాలయం జంక్షన్లో కార్తీక పౌర్ణమినాడు జరిగే బాణా సంచా పందేల్లో జట్కాబండి స్టాండ్ వాళ్ళనీ, సైకిల్ రిక్షా స్టాండ్ వాళ్ళనీ, ఒకళ్ళకి తెలియకుండా మరొకళ్ళని రామచంద్రం ఉసిగొల్పడంతో, వాళ్ళు తారాజువ్వల్నీ వెలక్కాయల్నీ వెలిగించడం మాని కర్రలతో కలియబడ్డారు. ఉప్పు పొట్లాం తిప్పడంలో ఉద్దండుడైన నాగరాజు కర్రసాము చెయ్యడంతో, అవతలి వాళ్ళకి దెబ్బలు బాగానే తగిలాయి. పోలీసులొచ్చి అందర్నీ కటకటాల వెనక్కు తోసిపారేశారు. మర్నాటి సాయంత్రానికల్లా అందరూ బయట కొచ్చేసినా, నాగరాజు మట్టుకు రాలేకపోయాడు. ధైర్యం చెదిరి, నాగరాజు ఆశ వదులుకొని కూర్చున్నప్పుడు, రామచంద్రం రంగంలో ప్రవేశించి, నాలుగో రోజుకల్లా నాగరాజుని విడుదల చేయించి, రెండు పార్టీలకీ సంధిచేసి, కేసుని కొట్టించేశాడు. మాణిక్యం మెళ్ళో తాళి కట్టి నాగరాజు రామచంద్రం ఋణం తీర్చుకొన్నాడు.

కొండకాపు నాగరాజుకీ, మాలపడుచు మాణిక్యానికి దగ్గరుండి పెళ్ళి చేయించిన రామచంద్రం రామచంద్రమూర్తే అయ్యాడు.

వరదల్లో కొట్టుకొచ్చే చెట్లపాట రామచంద్రం ఎప్పుడూ చెయ్యిజారి పోనివ్వలేదు. బలగాన్ని చడీచప్పుడు లేకుండా అడవుల్లోకి పంపించి, నీళ్ళు చొచ్చుకొచ్చిన మేరకు మంచి గంధం చెట్లని కూకటి వేళ్ళతోసహా పెళ్ళగించి నదిలో తోసిపారేయించి, పదిమైళ్ళు దిగువగా నలుగురెదుగురిగుండా పాట హక్కుదారుడిగా చెట్లని ఒడ్డు కీడ్పించేవాడు. వంట చెరుకుకి పనికొచ్చే చెట్లని పనివాళ్ళకి దానంచేసి, అసలు సరుకుని అమ్మి పాటకు వందరెట్లులాభాలు చేసుకొని, విస్తారంగా మూలధనం పెంచేసుకొన్నాడు.

దొంగ రవాణా విదేశీ వస్తువుల వ్యాపా

రాన్నీ ఎల్లమందు వ్యాపారాన్నీ హస్తగతం చేసుకొని, రెండు మూడు జిల్లాల్లో వీటి సర్క్యులేషన్ పెంచేసి విపరీతంగా నల్లధనాన్ని కూడబెట్టాడు

పేటికి లోన్ తీసుకొని, పొలంలో చాలా లోతైన రెండు బోరింగుల్ని దింపించాడు చుట్టుపక్కల పొలాల వాళ్ళ దగ్గర్నుంచి పండిన పంటలో, ఇరవై శాతం ధాన్యం రెట్టింపు ధరయిచ్చి కొని, తన కళ్ళంలో పోయించుకొని, మంచిపంట దిగుబడి చూపించేవాడు ధాన్య సేకరణకొచ్చే ప్రభుత్వాంగం, రూల్సు ప్రకారం సేకరించవలసినంత ధాన్యంకొని, గవర్నమెంటు రేటుప్రకారం డబ్బిచ్చిపోయేది మిగిలిన ధాన్యాన్ని మార్కెట్ రేట్లకమ్మి, ఇటు ప్రజలకీ, అటు ప్రభుత్వానికీ మంచివాడై పోయాడు కొంత నల్లధనం తెల్లగా మారి పోయేదిలా

ఎలమానిన బంధువుల్లో ఒకరికి రెండు లక్షలు లాటరీలోవస్తే ఆ టిక్కెట్టుని మూడు లక్షలిచ్చి కొనుక్కొని తను వెళ్ళి లాటరీ డబ్బుని అందుకొన్నాడు కట్టవలసిన పన్నులు కట్టి పారేసి మిగిలిన డబ్బు ధైర్యంగా బేంక్‌లో వేసుకొన్నాడు

ఎనభై వేలు ఖర్చు చూపించి కట్టించిన బంగాళాకో లక్ష ఎనభై వేలకు పైగా డబ్బు గుమ్మరించాడు.

మార్కుల వేటలో, ఉద్యోగాల వేటలో, లైసెన్సులు సంపాదించడంలో అసమర్థుల కండగా నిలిచి, ప్రజల్లో చాలా మంచి వాడై పోయాడు

కొడుకులూ, కూతుళ్ళూ అందరూ జీవితాల్లో సుఖంగా స్థిరపడ్డ తర్వాత, అనాధ శరణాలయానికి, హైస్కూలుకి ధారాళంగా విరాళాలిచ్చి, లోకానికి తెలుపుగా చూపించిన నల్లటి జీవితం నుంచి నిష్క్రమించి విశ్రాంతి తీసుకొన్నాడు

రామచంద్రాన్ని అంటిపెట్టుకొన్న ఒకే ఒక్క దుర్గుణం ఏమిటంటే, చచ్చేవరకూ నెరిసిన తలకీ, మీసాలకీ రంగు వేసుకోవడం. ఈ ఒక్క తెలుపునీ లోకానికి నలుపుగా చూపించాడు. □


శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్సుస్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్ 551, తెనాలి (ఎ. పి.)

బ్రాంచి. 26, నార్తుబోగ్ రోడ్, మద్రాసు-17.



దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక కోర్సుతో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నములు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం దగ్గులకు ఉచిత వైద్యం - రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.

బ్రాంచీలు:-తిరుపతి. నెల్లూరు. గుంటూర్లలో త్వరలో తెరవబడును.